# దళితుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

- రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- దళితులతో ఆత్మీయ సమ్మేళనం



దళితులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

కామారెడ్డి, నవంబర్ 4 : ఆర్థికంగా వెనుకబడిన దళితుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శనివారం దళితులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వాలు కూడా దళితుల గురించి ఆలోచించలేదన్నారు. కానీ సీఎం కేసీఆర్ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా ఎదిగేందుకు దళితబంధు పథకాన్ని అమలు చేశారన్నారు. ఒక్కొక్కరికి రూ.10 లక్షలు అందజేశారన్నారు. దశల వారీగా అందరికీ ఈ పథకం కింద ఆర్థిక సాయం అందుతుందన్నారు. దశాబ్దాల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్, టీడీపీలు దళితులను ఓటు బ్యాంకు గానే వాడుకున్నాయని విమర్శించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెడతారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను రూపొందించారన్నారు. కార్యక్రమంలో ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నిట్టు వేణుగోపాల్ రావు, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు నల్లవెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



హాజరైన దళితులు

# పెరుగుతున్న గులాబీ బలగం

- అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



షిండే సమక్షంలో పార్టీలో చేరుతున్న యువకులు

వేల్పూర్/ధర్పల్లి/ఎల్లారెడ్డి రూరల్/పెద్దకొడప్‌గల్, నవంబర్ 4 : ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో బీఆర్ఎస్‌లోకి వలసల జోరు కొనసాగుతున్నది. బీజేపీ, కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారు. తాజాగా కమ్మర్‌పల్లి, మోర్తాడ్, పల్లికొండ, భీమ్‌గల్ నుంచి సుమారు 150 మంది మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వేముల గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో కమ్మర్‌పల్లి రజక సంఘం నాయకులు, మోర్తాడ్ వ్యాయామశాఖ యూత్ సభ్యులు, పల్లికొండకు చెందిన హవా యూత్ సభ్యులు, లింగాపూర్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన పవన్ కళ్యాణ్, భీమ్‌గల్ టౌన్ కాంగ్రెస్ మైనార్టీ వైస్‌ప్రెసిడెంట్ జుబేర్, సల్మాన్, అజయ్ గౌడ్ ఉన్నారు.

**బాజిరెడ్డి సమక్షంలో 70 మంది చేరిక**

ధర్పల్లి మండలం దుబ్బాక గ్రామంలోని కాంగ్రెస్, బీజేపీకి చెందిన యువకులు, నాయకులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షరీఫ్**

కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమడుగు షరీఫ్ శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. షరీఫ్‌కు ఎమ్మెల్యే సురేందర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ఎమ్మెల్యే షిండే సమక్షంలో..**

పెద్ద కొడప్‌గల్ మండలంలోని అల్లాపూర్, అంజని గ్రామాలకు చెందిన సుమారు 20 మంది యువకులు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే షిండే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు



పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

# సీఎం కేసీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం

## బీఆర్ఎస్‌కు మద్దతుగా స్వర్ణకార సంఘాల ఏకగ్రీవ తీర్మానం



సీఎం కేసీఆర్‌కు మద్దతుగా తీర్మాన పత్రాన్ని అందజేస్తున్న స్వర్ణకారులు

బీబీపేట్, నవంబర్ 4: సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని మండలంలోని అన్ని గ్రామాల స్వర్ణకార సంఘాల సభ్యులు జనగామ గ్రామంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన కాపీని కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్, బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్‌కు అందజేశారు.

**మంత్రి వేములకు గౌడ సంఘం మద్దతు**

మోర్తాడ్, నవంబర్ 4: బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల వేముల ప్రశాంత్‌రెడ్డికే తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మండలంలోని వడ్యాట్ గ్రామానికి చెందిన గౌడ సంఘ సభ్యులు (42 కుటుంబాలు) శనివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ మేరకు తీర్మాన పత్రాన్ని స్థానిక బీఆర్ఎస్ నాయకులు గంధం మహిపాల్, వెల్మ రవీందర్‌కు అందజేశారు.



మంత్రికి మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న వడ్యాట్ గౌడ సంఘ సభ్యులు



నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా ఆయన స్వగ్రామమైన చీమన్‌పల్లి గ్రామంలోని అన్ని కులాల సభ్యులు సర్పంచ్ క్యాతం శివారెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి బాజిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బన్నీనాయక్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బుక రాజు, నాయకులు పాల్గొన్నారు.

– సిరికొండ, నవంబర్ 4

